# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కధలు- చదవండి - రంగులు వేయండి

## 21- యేసు చిన్న బాలికను బాగుచేయుట

(JESUS MAKES A LITTLE GIRL WELL)



సమర్పించినవారు

# 21- యేసు చిన్న బాలికను బాగుచేయుట

## (JESUS MAKES A LITTLE GIRL WELL)



## 21- యేసు చిన్న బాలికను బాగుచేయుట

(JESUS MAKES A LITTLE GIRL WELL)

*మార్కు 5:22-24, 35-42*

పండ్రెండు సంవత్సరములుగల ఒక బాలిక జబ్బుపడినది. ఆమె తండ్రి యేసునుగూర్చి తెలుసుకున్నాడు. ఆయన యేసునొద్దకు వెళ్ళి తన ఇంటికి వచ్చి తన కుమార్తెను తిరిగి స్వస్థపరచమని అడిగెను. అనేక వైద్యులు ఆమెను నయం చేయలేకపోయినా యేసు తలచుకుంటే ఆమెను స్వస్థపరచగలడని ఆ తండ్రికి తెలుసు. అయితే ఆచిన్న బాలిక మరణించెను. యేసు అక్కడకు వచ్చి ఆ బాలిక చేతిని పట్టుకొని ఈ విధముగా పలికెను. "చిన్నదానా! లెమ్మని నీతో చెప్పుచున్నాను." ఆమె వెంటనే తన పడకమీదినుండి లేచి ఆడుకొనుటకు సిద్ధముగా ఉండెను. యేసు మరణముపై మరియు జీవముపై అధికారము కలిగినవాడని దీని ద్వారా రుజువగుచున్నది.

ప్రార్థన

ప్రభువా! నేను నిద్రించుటకు సిద్ధపడుచున్నాను. నా ఆత్మను భద్ర పరచమని నిన్ను ప్రార్థించుచున్నాను. నేను మేలుకొనకముందే నేను మరణించినయెడల, ప్రభువా! నా ఆత్మను నీయొద్దకు తీసుకొనుమని ప్రార్థించుచున్నాను. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 11:25

అందుకు యేసు - 'పునరుత్థానమును జీవమును నేనే! నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును.'

# బైబిల్ లోని జీవులు

## రెక్కల పురుగు







రెక్కల పురుగు జన్మించాలంటే గొంగళిపురుగు ఒక గూడులోనికి వెళ్ళి అనగా ప్యూపా దశలోనికి వెళ్ళి చనిపోవును. వాస్తవంగా గొంగళిపరుగు చనిపోదు. అది ఆ గూడులో అందమైన రెక్కలపురుగుగా లేదా సీతాకోక చిలుకగా మార్పు చెందుచుండును.

ఇది దేనిని సూచిస్తుందంటే అనారోగ్యముతో చనిపోయిన ఒక బాలిక తిరిగి యేసు ప్రేమ ద్వారా స్వస్థత పొందుకొని తిరిగి జీవించుట జ్ఞాపకము చేయుచున్నది. అదేవిధంగా మనము మన పాపముల ద్వారా మరణించియుండగా యేసు ప్రేమ మనలను సజీవులుగా చేసెను.



## కీర్తనలు 103:1-3

1 నా ప్రాణమా! యెహోవాను స్తుతించుము. నా
సర్వ అంగములారా ఆయన పవిత్ర నామాన్ని
స్తుతించండి.
2 నా ప్రాణమా, యెహోవాను స్తుతించుము.
ఆయన నిజంగా దయగలవాడని మరచిపోకుము.
3 మనం చేసిన పాపాలన్నింటినీ దేవుడు క్షమిస్తు
న్నాడు. మన రోగాలన్నింటినీ ఆయన బాగు
చేస్తున్నాడు.



Translated by CLCI Bible College - Nidubrolu